# 11

# పరిచయం (2 పేతురు)

1 పేతురు పత్రికకు 2వ పేతురు పత్రికకు మధ్య గతించిన సమయాన్ని నిశ్చయించలేము. సరైన సమాచార లోపమువలన, పేతురు యింకా రోమ్‌లో ఉన్నట్టే ఊహించగలము. పేతురు ఇది తన రెండవ పత్రిక అని తన పత్రిక చదువువారికి చెప్పుచున్నారు (3:1). కాబట్టి ఈ పత్రిక కూడ తన మొదటి పత్రిక వ్రాసిన క్రైస్తవులకే వ్రాసి యుండవచ్చునని భావించవచ్చు. చిన్న ఆసియాలోని సంఘాల మధ్య నూతన సమస్యలు లేచుటకును, అవి పేతురు దృష్టికి చేరుటకు కావలిసినంత సమయం రెండింటి మధ్య గడచినది. రెండవ పత్రికకు సంబంధించినవి మొదటి పత్రికలోని వాటితో చాలా గమనించదగినంత వ్యత్యాసమైనవి. పత్రిక వ్యవహారమును మరియు ఎందుకు పేతురు దీనిని వ్రాసెను అనువాటిని చూచుట కంటే ముందు దీని యొక్క కర్తృత్వమును గూర్చి ఆలోచించుదాము.

### గ్రంథ కర్తృత్వం

క్రొత్త నిబంధనలోని కొన్ని పుస్తకాలు 2 పేతురు కలిగియున్నట్టి గ్రంథకర్త యొక్క ప్రామాణికత తరుచూ ఎక్కువగా సవాలు చేయబడింది. "ప్రామాణికత" అనగా పుస్తకమునకు గ్రంథ కర్తృత్వము పేరు యివ్వబడిన ఆ వ్యక్తియే వ్రాసాడా లేదా అని తెలుపునది. ఇక్కడ ప్రశ్నలను పరీక్షించనప్పటికిని, మీరు కావాలనుకుంటే టిండేల్ క్రొత్త నిబంధన వ్యాఖ్యానములను సంప్రదించవచ్చు.[1] ఈ పత్రిక సీమోను పేతురు గ్రంథకర్తగా గుర్తింపులతో ప్రారంభమైన వాస్తవము (1:1) మనలో అనేకులు విశ్వసించుటకు అది చాలును. అది పేతురు చేత వ్రాయబడినది అని చెప్పితే, పేతురుచే వ్రాయబడినది.

### వ్రాయుటకు గల సందర్భము

పేతురు మొదటి పత్రికను రెండవ పత్రికతో పోల్చితే వాటి దృక్పథములో ఒక స్పష్టమైన మార్పును మనము గమనించగలము. మొదటి పత్రిక వెలుపటి ప్రపంచమునుండి సంఘము పైకి తేబడిన ఒత్తిడిలను వివరించింది; కానీ రెండవ పత్రిక సంఘము లోపల ఉన్న సమస్యలపై దృష్టిసారించింది. రెండవ పత్రిక చాలా అరుదుగా శ్రమలను జ్ఞాపకం చేసింది.

రెండు పత్రికలు క్రీస్తు రెండవ రాకడకై చూసినప్పటికి, వారు దానిని సమీపించడం వ్యత్యాసమైనది. మొదటిదానిలో పేతురు మరియు ఆయన పత్రిక చదువువారు ప్రభువు యొక్క ఆలస్యములేని రాకడకై చూస్తే, రెండవ దానిలో పేతురు క్రీస్తు ఎందుకు ఇంకను తిరిగి రాలేదని అర్థం చేసుకొనుటలో పోరాడుతున్న క్రైస్తవులకు ప్రోత్సాహమును అందించెను. రెండు రచనల మధ్య చోటుచేసుకొన్న అభివృద్ధిని మనము పరిగణించినట్టయితే 1 మరియు 2 పేతురుల మధ్య వ్యత్యాసములను సులువుగా అర్థం చేసుకొనవచ్చును.

2 పేతురులో మూలవాక్యము "జ్ఞానము." క్రైస్తవుడు ప్రభువుకు విశ్వాసుడైయుండగోరితే, అతడు ఒక స్థితిలో అసత్యమునుండి సత్యమును తప్పక వేరుచేయవలెను. KJVనందు ఈ

పత్రికలో "తెలుసు," "తెలుసుకొన్న," "తెలుసుకొంటున్న" మరియు "జ్ఞానము" అను మాటలు పధ్నాల్గు మార్లు ఈ చిన్న పత్రికలో కనిపిస్తాయి. కేవలం 1వ అధ్యాయములోనే ఎనిమిది సార్లు కనిపించగా ఆరు వేరు వేరు గ్రీకు పదాలు వాటి వెనుక నిలిచినవి. వ్యత్యాసములను మరియు వాక్య రూపములను బట్టి "తెలుసుకొను" మరియు "జ్ఞానము" అనునది 1 పేతురులో కేవలం రెండుసార్లు మాత్రమే కనిపిస్తుంది. పేతురు పత్రికను చదువువారు ఏమి ఎరిగియున్నారు అనే విషయముపై 2 పేతురు పత్రికను వ్రాస్తున్నప్పుడు పేతురు గొప్ప అక్కర కలిగినవాడైయున్నాడు.

అబద్ధ ప్రవక్తలు సంఘములపై దండెత్తిరి. 2వ పత్రిక యొక్క ముఖ్య ఉద్దేశము క్రైస్తవులకు వారు విన్న నిజమైన సందేశమును జ్ఞాపకం చేయుట పేతురు తన్నుతాను అబద్ధ ప్రవక్తలలో వ్యత్యాసము చూపునట్టుగా పోల్చుకొని తన పత్రిక చదువువారికి దేవుడు వారి అపరాధమును బట్టి అట్టి అబద్ధ బోధకులకు తీర్పు తీర్చునని హామి యిచ్చెను. ఈ పత్రికూలతను నొక్కి చెప్పుటకు బదులు పేతురుగారు క్రీస్తు మరలా వచ్చును అని తెలుసుకోవాలని కోరుకొనెను. ఆయన వచ్చినప్పుడు భూమి ఆకాశము గతించిపోవును మరియు సమస్త ప్రజలు తీర్పుతీర్చబడుదురు. యిదియే 2వ పేతురు యొక్క సందేశము మరియు పత్రిక వ్రాయుటకుగల కారణము.

---

సూచన

[1]Michael Green, *The Second Epistle General of Peter and the General Epistle of Jude*, The Tyndale New Testament Commentaries, ed. R. V. G. Tasker (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1968).

---

## 2 పేతురు పత్రిక యొక్క సంక్షిప్త వర్ణన

**వందన వచనములు:** దేవునిచే ఎన్నిక చేయబడిన వారికి పేతురు వ్రాయుట (1:1, 2)

**I. దీనిని చేయుడి మరియు మీరెప్పుడును తొట్రిల్లరు (1:3–21).**
- A. దైవ స్వభావమునందు పాలివారగుట (1:3–7).
- B. మీ పిలుపును మరియు ఏర్పాటును ధృఢపరచుకొనుడి (1:8–15).
- C. ప్రభువు రాకడ మరియు శక్తిని గూర్చిన జ్ఞానవిషయములో నమ్మకముగా ఉండుడి (1:16–21).

**II. అబద్ధ బోధకులను గూర్చి జాగ్రత్తగా ఉండుడి (2:1–22).**
- A. అబద్ధ బోధకులు సత్యమార్గమును దూషింతురు (2:1–9).
- B. అబద్ధ బోధకులు ధిక్కరించువారు మరియు మొండివారు (2:10–16).
- C. అబద్ధ బోధకులు అవినీతికి బానిసలు (2:17–22).

**III. ప్రభువు రాకడను గూర్చిన వాగ్దానమును గుర్తుంచుకొనుడి (3:1–18).**
- A. అపహాసకులు బుద్ధిపూర్వకముగా మరతురు (3:1–7).
- B. ప్రభువు దీర్ఘశాంతము గలవాడు (3:8–10).
- C. ఏ విధమైన మనుష్యులుగా మీరుండవలెను? (3:11–18).